జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 19-10-2025 పేజీలు : 10

# మిగులు అభివృద్ధి పనులు త్వరితిగతిన పూర్తి చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 7లో...

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడే నిలిచిన బస్సులు, మూత పడ్డ పెట్రోల్ బ్యాంక్‌లు**

**కరీంనగర్ లో ఉద్రిక్తతల నడుమ బంద్ సక్సెస్‌ప్రైవేట్ వాహన యజమానుల దోపిడీ**

**బంద్ లో పాల్గొన్న బిసి సంఘాలు, కాంగ్రెస్, సీపీఐ, సిపిఎం, ఫార్వార్డ్ బ్లాక్**



# బంద్ సక్సెస్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** బిసిలకు42శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరుతూశనివారం బిసి జెఏసి ఆధ్వర్యంలో కాంగ్రెస్, వామపక్షాలు సిపిఐ, సిపిఐఎం, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు నిర్వహించిన బిసి బంద్ సంపూర్ణంగా కొనసాగింది. ఉమ్మడికరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలతో పాటు కరీంనగర్ లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బస్ స్టేషన్ల లో బస్ లు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయానికులు ఇబ్బందులు ఎదురుకున్నారు. ఉదయం 6 గంటలనుండి కరీంనగర్ బస్ డిపో ఎదుట బి సి సంఘాలు, సిపిఐ, కాంగ్రెస్, సిపిఐ ఎం పార్టీలు బైటా యించాయి.నగరంలో కొన్ని చోట్ల తెరిచి ఉన్న రెస్టారెంట్లు, హొటల్ ల కెళ్ళి సిపిఐ నాయకులు సామాన్లు విసిరేయడంతో హొటల్ యజమానులు, సీపీఐ నాయకుల మధ్య వాగ్వాదం పెరుగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ బంద్ లో పాల్గొన్నారు....

మిగతా 2లో...





# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**– పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి-కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతివైద్యాధికారులను ఆదేశించారు.

మిగతా 6లో...

6



వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

# వేములవాడలో బంద్ విజయవంతం


**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో బీసీ జేఏసి ఇచ్చిన పిలుపుమేరకు అఖిలపక్షం ఎద్దతుతోనిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీసీలకు 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమల్లో బీసీ వ్యతిరేకులు బీసీలపై పగతో, కక్షకట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోర్టుల ద్వారా



కేంద్రంలో అడ్డు పడుతూ, రిజర్వేషన్లు అమలు కాకుండా స్థానిక ఎన్నికలు జరుగకుండా, అడ్డుపడుతున్నారనిమండిపడ్డారు.ప్రభుత్వం జీవో 9తో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ, ఎన్నికల షెడ్యూల్ను, నోటిఫికేషన్ ను జారి చేస్తే రెడ్డి జాగృతి సంఘం నేతలు కోర్టుల ద్వారా అడ్డు కోవడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి ఆఖిలపక్షం మద్దతుతో బంధుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. పట్టణ వ్యాపారులు, హోటల్ యజమానులు, చిరు వ్యాపారులు, బస్సులు స్వచ్ఛందంగా బంధు పాటించి బంధును విజయవంతం చేశారు. బంధులో బీసీ నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్షం నేతలు పాల్గొని, పట్టణంలోని బ్రిడ్జి నుండి జాత్రా గ్రౌండ్ మీదుగా, అంబేద్కర్ విగ్రహం నుండి బద్దిపోచమ్మ దేవాలయం మీదుగా, తెలంగాణ చౌక్ వద్ద ధర్నా నిర్వహించి, కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపురం బస్టాండ్ వరకు సైకిల్ మోటార్ ర్యాలి నిర్వహించారు. బీసీల ఐక్యత వర్ధిల్లాలని, బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా, శాస్త్రీయంగా అమలు చేయాలని నినాదాలు చేశారు. తిప్పాపురం బస్టాండులో రాస్తారోకో నిర్వహించి, బీసీలకు జరుగుచున్న అన్యాయంపై పలువురు బీసీ నేతలు ప్రసంగించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు కావస్తున్నప్పటికి బీసీలకు స్వాతంత్ర్య,రాజ్యాంగ ఫలాలు అందకపోవడంతో, బీసీలు రాజకీయంగా, ఆర్తికంగా,సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో వెనుకబడిపోతున్నారని తెలిపారు.రాష్ట్ర జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల వాటా, కేటాను కేటాయించాలని, ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో బీసీలు 57.6 శాతం ఉన్నారని ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, 57.6 శాతమున్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకైఅసెంబ్లీలో, శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, బీసీ వ్యతిరేకులు బీ సీలపై పగతో, కుట్రలతో, కుతంత్రాలతో కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కోర్టుల ద్వారా రిజర్వేషన్ల అమలుకు, ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు ఏర్పరచారని అన్నారు. 9 శాతం లేని అగ్రకుల పేదలకు 10 రోజుల్లో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను 10 శాతం కల్పిస్తూ కేంద్రం ఆమోదిస్తే తప్పు లేదా అని, 57.6 శాతమున్న బీసీలకు కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేలా అవుతుందని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు, జేఏసీ నేతలు, అఖిలపక్షం నేతలు పొలాస నరేందర్ ఎన్. తిర్మల్ గౌడ్,బొజ్జ కనుకయ్య,బత్తుల మహేందర్ యాదవ్,సాగరం వెంకట స్వామి,కూరగాయల కొమురయ్య, ఇప్పపూల అజయ్,రామతీర్థపు రాజు,మారం కుమార్,కొండ కనుకయ్య,పిన్నంశెట్టి హన్మాండ్లు,ఛాకినాల అంజయ్య, కడార్ల రాములు, ఆవునూరి ప్రభాకర్, ఇల్లందుల వెంకటేష్,నిమ్మశెట్టి విజయ్,జోగిని శంకర్ నేదురి బాబు,మల్లారం దేవయ్య,అన్నారపు ఇస్తారి, ఎల్ల దేవరాజు,ఉయ్యాల భూమయ్య, కనపర్తి సుధాకర్,కుంభం రవీందర్,తుం రాజు,ముద్రకోలా హేలపతి, ముద్రకొల నర్సయ్య,ముద్రకొలు గణేష్ లతో పాటుగా సుమారు 100 మంది బీసీ నేతలు పాల్గొన్నారు.

## గర్జనపల్లి లో గుండెపోటు తో బారాస నేత మృతి

**వీర్నపల్లి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** గర్జనపల్లిలో బారాస అనేత ఆకస్మిక మరణం పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గజ్జల ఆనందం 42 సంవత్సరాలు శుక్రవారం రాత్రి అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురై కుటుంబ సభ్యులు కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటు తో మృతి చెందాడని తెలిపారు. ఈ సంఘటనతో గర్జనపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి గ్రామస్తులు ,వివిధ పార్టీలకు చెందిన నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు . బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



# బంద్ సక్సెస్...

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడే నిలిచిన బస్సులు, మూత పడ్డ పెట్రోల్ బ్యాంక్‌లు**

**కరీంనగర్ లో ఉద్రిక్తతల నడుమ బంద్ సక్సెస్ప్రైవేట్ వాహన యజమానుల దోపిడీ**

**బంద్ లో పాల్గొన్న బి సి సంఘాలు, కాంగ్రెస్, సీపీ ఐ, సి పి ఎం, ఫార్వార్డ్ బ్లాక్**





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** బిసిలకు42శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరుతూశనివారం బి సి జె ఏ సి ఆధ్వర్యంలో కాంగ్రెస్, వామపక్షాలు సిపిఐ, సి పి ఐ ఎం, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు నిర్వహించిన బి సి బంద్ సంపూర్ణంగా కొనసాగింది. ఉమ్మడికరీంనగర్ జిల్లా లోని జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలతో పాటు కరీంనగర్ లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. బస్ స్టేషన్ల లో బస్ లు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ప్రయానికులు ఇబ్బందులు ఎదురుకున్నారు. ఉదయం 6 గంటలనుండి కరీంనగర్ బస్ డిపో ఎదుట బి సి సంఘాలు, సిపిఐ, కాంగ్రెస్, సిపిఐ ఎం పార్టీలు బైటా యించాయి.నగరంలో కొన్ని చోట్ల తెరిచి ఉన్న రెస్టారెంట్లు, హోటల్ ల కెళ్ళి సిపిఐ నాయకులు సామాన్లు విసిరేయడంతో హోటల్ యజమానులు, సీపీఐ నాయకుల మధ్య వాగ్వాదం పెరుగడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ బంద్ లో పాల్గొన్నారు. మండలాల్లో బి సి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. **జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణంగా బంధ్ నిర్వహించారు.కరీంనగర్ పట్టణంలో జ్లిలా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు పులి ఆంజనేయులు గౌడ్ ,నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, బస్ స్టాండ్, ఇందిరా చౌక్ కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరాస్తా తదితర ముఖ్య ప్రాంతాల్లో చేపట్టిన బంద్ లో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి తో, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె సిరాజ్ హుస్సేన్, మాజే హౌస్ ఫెడ్ ఛైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద యెత్తున పాల్గొని నగరంలోని పలు వ్యాపార వాణిజ్య సంస్థలను, దుకాణాలను మూసివేయాలని కోరడంతో ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి మూసి వేశారు. **ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ:**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ, ఆల్ ఇండియా యూత్ లీగ్ బండారి శేఖర్, రావుల ఆదిత్య ఆధ్వర్యంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ బీజేపీ వైఖరికి నీరసంగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని కామన్ నుండి, తీగల బ్రిడ్జి, బైపాస్ , ఎన్టీఆర్ చౌరస్తా, కలెక్టరెట్, బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, ఆర్ అండ్ బి చౌరస్తా మీదిగా పెద్ద ఎత్తున ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ, ఆల్ ఇండియా యూత్ లీగ్ ఆధ్వర్యంలో బండారి శేఖర్, రావుల ఆదిత్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

**రోడ్ పై బైటా యించి నిరసన తెలిపిన సీపీఎం, ఫార్వర్డ్ బ్లాక్:**సిపిఎం, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకే స్థానిక బస్టాండ్ వద్దకు చేరుకొని బస్ డిపో ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం బస్టాండ్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా మార్కెట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈసందర్భంగా మిల్కురి వాసుదేవ రెడ్డి, అంబటి జ్యోజి రెడ్డి మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అర్చినట్లు బీసీల పట్ల ముసలి కన్నీరు కారుస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశే ఎదురుకావడం బలహీనవర్గాలను నిరాశపరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, నాయకులు తిప్పారపు సురేష్, జి.తిరుపతి,గజ్జల శ్రీకాంత్,కొంపల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, తదితరులు పాల్గొన్నార.**సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో:**శనివారం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్ లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్ లో పాల్గొన్నదని, ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ నాయకుల హోటళ్ళు బంద్ పాటించకపోవడంతో వాటిని మూసివేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కటికరెడ్డి బుచన్న యాదవ్ ,బామండ్ల పెల్లి యుగేందర్,బీర్ల పద్మ, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్,నాయకులు చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్ కుమార్,కేశబోయిన రాము,మాడిశెట్టి అరవింద్ కనకం సాగర్,తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సేవలో దత్తగిరి మహారాజ్




**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శనివారం సంగారెడ్డి జిల్లాకు బర్దిపూర్ కుచెందిన శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహారాజ్ విచ్చేశారు. దత్తగిరి మహారాజ్ఆలయానికి రాగానే, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దత్తగిరి మహారాజ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో మహారాజ్ కి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, ఆలయ అర్చకులు, వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మోడల్ అందుకున్న జారుషా

### గోల్డ్ మెడల్ సాధించిన ధర్మారం విద్యార్థిని

**ధర్మారం,అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి సువర్ణ – శ్రీనివాసు ల కూతురు జారుష ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ గోల్డ్ మోడల్ సాధించింది. ఉస్మానియా యూనివర్సిటీ మహిళా యూనివర్సిటీ కాలేజ్ (వీరనారి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ) 2021- 2024 బ్యాచ్ కి చెందిన కొత్తపల్లి జరూష గోల్డ్ మెడల్ సాధించింది. శనివారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు.ధర్మారం గ్రామానికి చెందిన జరూష గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.జరూష బిఏ పొలిటికల్ సైన్స్ లో యూనివర్సిటీ పరంగా అత్యధిక మార్కులు




సాధించడంతో గోల్డ్ మెడల్ వరించింది.జారుష తల్లిదండ్రులు తన కూతురు గోల్డ్ మోడల్ సాధించడంతో సంతోషం వ్యక్తం చేశారు. జారుషకు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రాంతీయ వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స

### - గాయంతో బాధపడుతున్న వ్యక్తికి ప్లాస్టిక్ సర్జరీ

**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో వైద్యులు మరో అరుదైన శస్త్ర చికిత్స చేసి, అత్యుత్తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. నరసింహాచారి అనే వ్యక్తికి గాయమై, చర్మం పూర్తిగా పాడైంది. దీంతో ఆర్థో వైద్యుడు అనిల్ ఆధ్వర్యంలో రోగి శరీరంపై ఉన్న తన చర్మాన్నే వేరొకచోటి నుండి తీసి గాయానికి అతికించారు.




ఇలాంటి అరుదైన ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్లు హైద్రాబాద్ లాంటి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్లాస్టిక్ సర్జన్ల ఆధ్వర్యంలో జరుగుతాయి. కానీ వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య ప్రోత్సాహంతో డాక్టర్ అనిల్, మత్తు వైద్యులు డాక్టర్ తిరుపతి సహకారంతో ఈ ఆపరేషన్ దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సర్జరీలో పాల్గొన్నఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ సిబ్బంది, ఇతరులకు డా. పెంచలయ్య అభినందనలు తెలిపారు. వీటితో పాటు గత 24 గంటల్లో 2 సాధారణ కాన్పులు,8 ఆపరేషన్ కాన్పులు,5 ఆర్థోపెడిక్ ఆపరేషన్లు,5 జనరల్ సర్జరీలు మొత్తం కలిపి 20 ఆపరేషన్లు జరిగాయి. సిరిసిల్ల జిల్లా ప్రజలు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను విరివిగా వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ డా. పెంచలయ్య కోరారు.

# బీసీ రిజర్వేషన్ కు పూర్తి మద్దతు

### బందులో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు

**ధర్మారం అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన బందు పిలుపు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కొరకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.ధర్మారం మండల కేంద్రంలోని వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం మానవ



హారంగా ఏర్పడి బీసీల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని కోరారు.ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నవోదయ పరిమిత సీట్ల గడువు పెంపు

**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో పరిమిత సీట్ల గడువు తేదీని ఈనెల 23 వరకు పొడిగించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే. బ్రహ్మానందరెడ్డి శనివారం తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 2026బి 27 విద్యా సంవత్సరానికి 9వ, 11వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8,10 తరగతులు చదువుతున్న ఉమ్మడి జిల్లా విద్యార్థులు అర్హులని వివరించారు.

# జిల్లా గౌడ సంఘం అధ్యక్షునికి సన్మానం



**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తన స్వగ్రామం కొలిమికుంట లో గల సొంత భూమి సర్వే నంబర్ 176 బి లో ఒక గుంట భూమిని తన తల్లి తాళ్లపల్లి జననమ్మ జ్ఞాపకార్థం కొలిమికుంట గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘానికి దానం ఇచ్చారు. ఈ మేరకు భూమి పత్రాలు శనివారం సంఘం భవనంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘ సభ్యులు మాట్లాడుతూ సంఘ భవనం కోసం తన సొంత భూమి ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం తాళ్లపల్లిని సన్మానించి, తన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో బందుసంపూర్ణం

**కాల్వ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 18):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో బిసి శాతం మద్దతుగా రాష్ట్ర బంధు పిలుపులో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వ్యాపార వాణిజ్య సంస్థలు శనివారం రోజున సంపూర్ణ బంధు పాటించాయి అన్ని సంఘాలు లతోపాటు రాజకీయ పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.

# మానకొండూర్ లో బంద్ ప్రశాంతం



**మానకొండూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బిసి 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన బంధు పిలుపు మేరకు మానకొండూరు మండల వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బందుకు విద్యాసంస్థలు, వాణిజ్య, వ్యాపార వర్తకులు, పెట్రోల్ బంకులు మద్దతు కు సహకరించారు, వీరితో సహా అన్ని రాజకీయ పార్టీలు ఎవరికి వారు బందులో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# బీసీ జేఏసీ పిలుపుతో ఎల్లారెడ్డిపేటలో బంద్ ప్రశాంతం

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంని వివిధ గ్రామాలలో ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు



పెట్రోల్ బంక్ లో హొటల్లు కిరాణా షాపులు యజమానులు 42 శాతం బీసీ రిజర్వేషన్ తో అమలు కాకపోవడంతో నిరసనగా శనివారం రోజు జేఏసీ నాయకులు బందుకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో సంపూర్ణ బంధు పాటించినట్టు జేఏసీ కన్వీనర్ బండారు బాల్ రెడ్డి నాయకులు కదిరి శ్రీనివాస్ నందికిషన్ ,గౌస్ మండే శ్రీను , కృష్ణ హరి , బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ హక్కుల సాధన కోసం సింగరేణి బంద్

## - సింగరేణి బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం నాయకులు బత్తుల రమేష్

**రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** బీసీ హక్కుల సాధన కోసం సింగరేణి బంద్ లో పాల్గొన్నామని సింగరేణి బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న బీసీ బంద్లో భాగంగా, బీసీలకు రాజకీయ, సామాజిక, విద్యా, వైద్య రంగాలలో 42% రిజర్వేషన్లు అమలు చేసి రాజ్యాంగ పరిరక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ, సింగరేణి బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ బత్తుల రమేష్ నాయకత్వంలో, బీసీ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని, ఓసీ%-%2 మేనేజర్ ఆవుల సంపత్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ మధుసూదన్, నాయకులు కన్న కిషన్ కుమార్ గౌడ్, ఉయ్యాల కుమారస్వామిగౌడ్, దేవ శ్రీనివాస్,



కే.ఎన్.చారి, మద్దె రాజకుమార్, సంపూర్ణం, మర్రి ఓదెలు, కే.రామచందర్, సదానందం, సదన్, సురేష్, సుధాకర్, సత్తయ్య, పోషం, రాజేశం, రవి, అరుణ్, సంపత్, ఆకుల శ్రీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత బాలుడికి ఆపన్న హస్తం



**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట కు చెందిన దీకొండ స్వాద్విన్ తల్లిదండ్రులు మరణించి అనాధగా మారిన విషయం విధితమే. అయితే బాలునికి ఆపన్న హస్తం అందించేందుకు పలువురు ముందుకు వస్తున్నారు. రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రు.12,500 బాధిత బాలుడికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దినకర్, ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి, గంగేశం, శ్రీనివాస్, నరసయ్య, రజియొద్దీన్, రాజకుమార్, యుగేందర్, శంకరయ్య, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత బాలునికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయి అనాధగా మారిన బాలుడు స్వాద్విన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం పరామర్శించి రు.20,000 ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వ పరంగా



అందాల్సిన సహాయం వెంటనే అందేలా చూడాలని ఆదేశించడంతో పాటు భవిష్యత్తులో అన్ని విధాలా బాలుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన కుక్కల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి రు. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్

**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్ర విషయమై జిల్లా కలెక్టర్ పమేలసత్పతి తో మాట్లాడి అనుమతులు మంజూరు చెయించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మండల రైతుల పక్షాన, మార్కెట్ యార్డ్ పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



# బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే కు నిరసనగా శనివారం తెలంగాణ బీసీ బంద్ కు పిసిసి ఆదేశాల మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ల పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని బిజెపి , బిఆర్ఎస్ పార్టీల ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బిజెపి ధర్నా

**చొప్పదండి, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనియెడల రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేనప్పుడు తప్పుడు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనాభాపరంగా కనీసం 9 మందికి మంత్రులుగా అవకాశం కల్పించాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య, గుండేటి శివశంకర్ ,మాజీ ఎంపిటిసి తోట కోటేష్,మాజీ మండల



అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి,మొగిలి సారయ్య, మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, బిసి నాయకులు చీకట్ల లచయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్,పెద్ది వీరేశం,ఎడ్ల సురేష్, చల్ల అనూష్,సమరసింహారెడ్డి, రాజేందర్,దుశాంత రెడ్డి, రాపెల్లి శ్రీనివాస్, జక్కుల అంజయ్య, కాయిత సాయి, తాల్లపెల్లి రవి, గుంటి ఐలయ్య,పలోజీ వెంకటరమణ ,తమ్ముడి రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం

## ర్యాలీ ధర్నాలో పార్టీకి అతీతంగా పాల్గొన్న నాయకులు




**సుల్తానాబాద్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** బీసీలకు రాజ్యాధికారం కావాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, అఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ సుల్తానాబాద్ మండలంలో విజయవంతమైంది. 56% ఉన్న బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 42% కల్పించాలని ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో భాగంగా శనివారం మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బహుజన సమాజ్ పార్టీ లతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. ఉదయం నుండి పట్టణంలో కలియ తిరిగిన అఖిలపక్షం నేతలు వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు సినిమా హాల్ పాఠశాలలను మూయించి వేశారు. పట్టణంలో ర్యాలీగా తిరిగిన అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ, అత్యధికంగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం రావాలని పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న ఉద్యమానికి బీసీ లందరూ మద్దతుగా నిలవాలని బీసీల ఐక్యతను సాధించేంతవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని రానున్న రోజుల్లో బీసీలు రాజ్యాధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలన్నారు. 42 శాతం కచ్చితంగా అమలు చేసి తీరే విధంగా ఉద్యమించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు గుర్రాల మల్లేశం సాయిరీ మహేందర్ కూకట్ల నాగరాజు సౌదర్ మహేందర్ అబ్బాయి గౌడ్ పారుపల్లి గుణపతి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పన్నాల రాములు చిలక సతీష్ బుర్ర శ్రీనివాస్ పాలరామారావు బోయినీ రాజ మల్లయ్య కందుల శ్రీనివాస్ దికొండ భూమేష్ అమీర్ శెట్టి తిరుపతి మండల రమేష్ రాజలింగం పురం రమణ , కుమార్ మొలుగూరి అంజయ్య వలస నీలయ్య బాబురావు చతరాజు రమేష్ వేగోళం శ్రీనివాస్ గౌడ్ ఆవుల శివ శీలం శంకర్ సంపత్ పకీర్ యాదవ్ సర్వేశ్ తో పాటు వివిధ పార్టీ నాయకులు బీసీ సంఘం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ .సుబ్బారెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## కాంగ్రెస్ నేతకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళి

**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శ్రీనివాస్ స్మారక ద్వాదశ దినకర్మ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.



## అక్టోబర్ 22న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , అక్టోబర్ -18:** జల్లాలోని నిరుద్యోగ యువతి ,యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 22న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఇండస్ట్రీస్ సంస్థ పెద్దపల్లి జిల్లాలో మిషన్ ఆపరేటర్ ,సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ ,మిషన్ లేబర్, క్లర్క్, ఆఫీస్ స్టాఫ్, మొత్తం 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మిషన్ ఆపరేటర్, సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ పోస్టులకు పదవ తరగతి ,ఐటిఐ, డిప్లమా చేసినవారు, క్లర్క్ అండ్ ఆఫీస్ స్టాఫ్ పోస్టులకు డిగ్రీ, డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 22న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో %=శీఎ చీశీ%. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9652853295, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 18:** పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో శనివారం సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, "జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు. " ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు.జిల్లా జడ్జి శ్రీమతి కె.సునీత, మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించు కోవాలి అని అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భం లో సరియైన సమయంలో స్పందించి సి పి ఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా. మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -18:** జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బైపాస్ పై వడ్లు ఎండబెట్టుకునే అవకాశం కల్పించండి : విలీన గ్రామాల రైతులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలకు చెందిన మాజీ కౌన్సిలర్ బలగం నాగరాజు ఆధ్వర్యంలో విలీన గ్రామాల రైతులు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందించారు.విలీన గ్రామాలైన చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్ ముష్టి పెల్లి, చంద్రంపేట, రగుడు, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన రైతులకు వడ్లు ఆరబెట్టుటకు సరైన స్థలం లేనందున, బైపాస్ రోడ్డుపై వడ్లు ఆరబెట్టుకునేందుకు అనుమతించాలని కోరారు గత ఐదు సంవత్సరాలుగా సిరిసిల్ల రెండవ బైపాస్ ను వడ్లు ఆరబెట్టుకోవడానికి ఉపయోగించు కుంటున్నామని వివరించారు బైపాస్ కు వడ్లు ఆరబెట్టుకోవడానికి అవకాశం ఇప్పించవలసిందిగా ప్రభుత్వ విప్ కోరారు దీనికి వారు సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి, వడ్ల కొనుగోలు కేంద్రానికి కృషి చేస్తామని చెప్పడం జరిగిందని అదేవిధంగా ప్రతి గ్రామానికి మరియు వార్డులకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కేటాయించిన స్థలాలకు వాహనాలు పోవడానికి రోడ్లు మరియు కాంపౌండ్ వాల్ ఒక షెడ్డు నిర్మించి రైతులకు సహకారం అందించాలని కోరారు దీనికి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్య కొరకై పరిష్కారాన్ని చూస్తానని చెప్పడం జరిగిందని తెలియచేసారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బొల్లం నాగరాజు గౌడ్ మరియు 24 వ వార్డు బుర్ర లక్ష్మి శంకరయ్య, మరియు ముష్టి పెల్లి రగుడు చంద్రంపేట పెద్ద బోనాల పెద్దూర్ వెంకటాపూర్ గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా బి. ఆర్ఎస్, బి.జె.పి పార్టీల ఆధ్వర్యంలో బంద్

### బిసి సంఘాల బందు పిలుపు మేరకు మండలంలో బందు పాటించిన వ్యాపార సంస్థలు



**ముత్తారం, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):** మండల బి.ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు బిజెపి మండల శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి ఇరు పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్ మద్దతుగా బందు పాటించడం జరిగింది. రెండు పార్టీల ఆధ్వర్యంలో బందు సంపూర్ణంగా చేశారు. ఈ బందుకు వ్యాపార సంస్థలు పాఠశాలలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ బందు పాటించారు. అనంతరం అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఇష్టానుసారంగా రిజర్వేషన్ కల్పించి ప్రజలను పట్టించే కార్యక్రమం సరైన నిర్ణయం కాదన్నారు. రిజర్వేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేనప్పుడు తప్పుడు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ పై పొంతన లేని విధానాలు చేపడుతూ ప్రజలను పక్కదారి పట్టించే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. ముందుగా ఇచ్చిన హామీలను నెరవేర్చ లని డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి మండల శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేక ఇష్టం వచ్చిన రీతిలో రిజర్వేషన్ ప్రకటించి%శీ%దని సాధ్యం కానీ రిజర్వేషన్ ను కేంద్రం పై నిందలు వేస్తూ అబాసు పాలయిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపిటీసీలు సర్పంచులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత శనివారం సిరిసిల్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి. సుందరయ్య నగర్ లో వ్యాధి నిరోధక టీకా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్ ప్రకారంగా ఇవ్వాలని అన్నారు. తల్లిదండ్రులు విధిగా పిల్లలకు టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు మరియు రికార్డులు పరిశీలించారు.



సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### -పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి-కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతివైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి.. ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు.. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలుపెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు.గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు




చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. **నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి** ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీ. సీ.. రిజర్వేషన్ కు మద్దతుగా బందు



**ముత్తారం అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):** శనివారం రోజు మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుతో మండలంలో వ్యాపార దుకాణాలు స్కూల్లు బంద్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మూయించారు బిజీ రిజర్వేషన్ కు మద్దతుగా బందు చేయించిన కార్యక్రమానికి వ్యాపారులు సహకరించి బందు పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,నాయకులు తూటి రఫీ, తాటిపాముల శంకర్, లక్కం ప్రభాకర్,గద్దం కుమార్, కాశీవొజ్జుల చారి, అకోజు అశోక్,అనవేన తిరుపతి, యూత్ నాయకులు, గుడివెనుక ప్రసాద్,రాజేందర్, పన్నాల సురేష్, సాధ స్వామి,లక్కం రాజు, విరగోని అజయ్,రాజేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న "త్విష" - 2025




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని రేకుర్తి, రాజశ్రీ కన్వెన్షన్స్ ప్రాంగణంలో ఎక్స్ప్లోరికా పాఠశాల ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని "త్విష", అంటే 'అంతర్గత వెలుగు' అనే పేరుతో అత్యంత వైభవంగా, అర్థవంతంగా వేడుకలను నిర్వహించారు.చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా, విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా, దీపావళి ప్రాముఖ్యతను తెలిపే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో భాగంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ (ఆహార దుకాణాలు), క్రాఫ్ట్ స్టాల్స్ (చేతివృత్తుల దుకాణాలు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు గీసిన చిత్రాలతో కూడిన కళా ప్రదర్శన (ఆర్ట్ ఎగ్జిబిషన్) కూడా కార్యక్రమానికి అదనపు శోభను తెచ్చింది.ఈ సందర్భంగా, పాఠశాల విద్యార్థులలో సామాజిక బాధ్యత, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఫుడ్, క్రాఫ్ట్ స్టాల్స్ అమ్మకాల ద్వారా సేకరించిన మొత్తాన్ని అంధ పాఠశాల, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు విరాళంగా అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.పర్యావరణం పట్ల శ్రద్ధ, ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ, వేడుకలకు హాజరైన ప్రతి తల్లిదండ్రులకు పర్యావరణ అనుకూలతను ప్రోత్సహిస్తూ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఇలాంటి పండుగ వేడుకల ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, దాతృత్వం, మన సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ప్రసూన ,రష్మిత, అనుకర్ రావు ,రాకేష్, ప్రాచి, వి యు ఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ , పాల్గొని వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ప్రిన్సిపాల్జి

## జిల్లా బిసి జాక్ ఆధ్వర్యంలో విజయవంతమైన బంద్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం కోటాను ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉమ్మడి జాక్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బంద్ ను నిర్వహించారు జిల్లా జాక్ నాయకులు సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ ఏరియాలో తిరుగుతూ షాపులను మూసివేయించారు బీసీలకు అన్యాయం జరుగుతుందని స్థానిక సంస్థల్లో శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నినాదాలు చేస్తూ జిల్లా నాయకులు ఉత్సాహంగా బంద్ లో పాల్గొన్నారు షాపు యాజమాన్యు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేసారు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం కోసమెరుపు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్ గడ్డి నరసయ్య కత్తెర దేవదాస్ కల్లూరి రాజు,చొక్కాల రాము,వెంకట్ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా మద్దతుతో విజయవంతమైన బీసీ బంద్

**రామగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి) :** ప్రజా మద్దతుతో రామగిర్ మండల కేంద్రంలో బీసీ బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన నిర్ణయంపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కూడా బీసీ సంఘాలకు మద్దతు తెలపగా, మండల కేంద్రంలోని వర్తకులు, వ్యాపారులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సముదాయాలను మూసివేయడంతో బంద్ ప్రశాంతంగా సాగింది. రామగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ బంద్ లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, హైకోర్టు స్టేను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన ఈ బంద్ రామగిరి సహా మొత్తం రాష్ట్రంలో విస్తృతంగా నిర్వహించబడింది.

**బీసీ బంద్ - ఎవరిపై ఎవరి పోరాటం:** శనివారం జరిగిన బీసీ బంద్ తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన ఈ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ మద్దతు ఇవ్వడంతో ప్రజల్లో "ఈ పోరాటం ఎవరిపై?" అన్న సందేహం తలెత్తింది. బీసీలకు కాంగ్రెస్



ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటోందని ఆరోపిస్తోంది. అయితే అదే బంద్‌కు బీజేపీ రాష్ట్ర నాయకత్వం మద్దతు ఇవ్వడం రాజకీయ వర్గాల్లో తాజా చర్చను లేవనెత్తింది. కాగ పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా ఈ బంద్‌కు మద్దతు ఇవ్వడం ప్రజల్లో మరింత విస్తృత చర్చకు నాంది పలికింది. బీసీ హక్కుల కోసం అని ప్రారంభమైన ఈ బంద్ చివరికి రాజకీయ వేదికగా మారి, బీసీల రిజర్వేషన్ల కన్నా పార్టీల ఓటు లెక్కలే ఎక్కువగా చర్చకు వస్తున్నాయన్న భావనను పలువురు విద్యావంతులు, విశ్లేషకులు వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని రేసులో మత్స్య శాఖ ఉమ్మడి రాష్ట్ర మాజీఅధ్యక్షుడు

**చేతి ధర్మయ్య**

**కాల్వ శ్రీరాంపూర్ ( ప్రజా జ్యోతి) అక్టోబర్ 18:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతుపల్లి గ్రామానికి చెందిన చేతి ధర్మయ్య పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని బరిలో ఉన్నారు, ఈయన ఆ గ్రామ సర్పంచ్ గా పనిచేశాడు, ఈయన భార్య చేతి లీల మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా పనిచేసింది, అంచలంచెలుగా ఎదిగి గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశాడు, రాజకీయ



అనుభవంతో పాటు సామ్యుడిగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల్లో ప్రజల్లో మంచి పేరు ఉంది జిల్లా అధ్యక్షుని పదవి ఇస్తే పార్టీ బలోపేతం అవుతుందని మండల నాయకులు కార్యకర్తలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా పదవి ఇవ్వాలని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు

# సీనియర్ జర్నలిస్ట్స్ వల్లీశ్వర్‌కు అరుదైన గౌరవం

**- తెలంగాణకు దక్కిన ఖ్యాతి ఇది-డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజా జ్యోతి),, అక్టోబర్ 18:** తెలంగాణా సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్ కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా లో జరిగిన మూడు సదస్సులో పాల్గొని, ప్రసంగించాలని ఆహ్వానం మేరకు ఆయన భారతదేశం తరపున వాణిని విశ్వవేదికపై వినిపించారు. జర్నలిజం, గ్లోబల్ ఎన్విరాన్మెంట్ అంశాలపై ప్రపంచ ప్రతినిధులతో పాటు శనివారం ప్రసంగించారు. తెలంగాణలోని గత ప్రభుత్వాలకు వల్లీశ్వర్



సలహాదరుడిగా ఉన్నారు. ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సలహాదారులుగా కొనసాగుతున్నారు. ప్రపంచవేదికపై జర్నలిజం గళం వినిపించిన వల్లీశ్వర్ కు అభినందనలు వెలువెత్తాయి. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ రజ్జుబయ్యా, రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర సహా నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

**గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 18:** జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రి చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించటంతో శనివారం రోజున జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు శచింతకుంట విజయరమణ రావు లు వెళ్లి వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఫోక్సో చట్టంపై అవగాహన

**ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మధ్య తేడాల గురించి వివరించి, వారికి అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడం ఎలా అన్న అంశాలపై సున్నితంగా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో అనుసంధానాన్ని మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్ పాల్గొని, విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా మారేలా ప్రేరణాత్మక సందేశం అందించారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 18,ప్రజాజ్యోతి:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,సిఐ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి అనిల్,గున్నాల హరీష్ ,కొత్తూరి మధుకర్,బేతి సునీల్ రెడ్డి అనే వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా తీగలగుట్టపల్లె వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు,నిందితుల పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు,ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెండవసారి సైతం పట్టుబడినట్లయితే ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు,

# బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మద్దతు




**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ బందుకు అన్ని రాజకీయ పార్టీలు, బీసీ జేఏసీ సంఘాలు పిలుపునివ్వగా చందుర్తి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కూడా బందుకు మద్దతు తెలిపాయి. ఎన్గల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు కుసుంబా జనార్దన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలను మూసివేయించారు. బండపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు ఇసాక్ ఆధ్వర్యంలో పాఠశాలలతో పాటు దుకాణాలను కూడా మూయించారు. మిగతా గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాఠశాలలను, దుకాణాలను మూయించారు.

# మెడికల్ సీటు సాధించిన అన్విత్ గౌడును సన్మానించిన పుట్ట మధుకర్

**వైద్యవృత్తిని గొప్పవరంగా బావించి ప్రజలకు సేవ భావంతో పనిచేయాలి..**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



**ముత్తారం అక్టోబర్ ,18 (ప్రజాజ్యోతి)** మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు రమేష్ కుమారుడు మెడికల్ సీటు సాధించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మండల నాయకుల తో కలిసి శాలువాతో సత్కరించారు. అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్ స్వప్న దంపతుల కుమారుడు అన్విత్‌గౌడ్‌కు నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు రాగా శనివారం గట్టు రమేష్ నివాసంలో ఆ విద్యార్థిని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్ చదువు పూర్తయ్యాక డాక్టర్ వృత్తిలో సేవాగుణం అలవాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కలలకు సాకారం చేస్తూనే వృత్తికి న్యాయం చేస్తూ ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు మద్దెల పోచాలు, బైరి రాజమల్లు,ఎడ్ల అజయ్, నా%శీ%సాని రాజయ్య, ఆలువోజు బ్రహ్మయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియు అనారోగ్యంతో బాధపడుతున్న పుప్పాల శోభా ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య పి ఎస్ సి ఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, పోతిపెద్ది రమణారెడ్డి, మాజీ సర్పంచ్, ఇల్లందుల అశోక్ గౌడ్, దుబాసి శ్రీనివాస్, భూపెల్లి మొగిలి, మధుకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి

**నాగారంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సందర్శన**



**కోనరావుపేట: అక్టోబర్.18 (ప్రజాజ్యోతి)** రైతులు వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించుకుని ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు సూచించారు. శనివారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు సాంకేతిక జ్ఞానాన్ని అందించాలని పలు సూచనలు సలహాలు అందించారు. వాతావరణ కేంద్రం, ఐ ట్రాపర్, పరికరాల వినియోగంపై వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. వాతావరణం మార్పులు, కీటకాల దాడులపై పంటలపై చూపే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి తగు జాగ్రత్తలు పాటించి ఆర్థిక నష్టాలను నివారించవచ్చని సూచించారు. రైతులు తమ అనుభవాలను సమస్యలను విద్యార్థులతో పంచుకోగా, సమస్యలకు పరిశోధనాత్మక పరిష్కారాలను కనుగొనందుకు కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు నాగారం గ్రామంలో క్షేత్రస్థాయిలో అమర్చిన స్మార్ట్ కెమెరా ఆధారిత ట్రాప్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక పరికరాల పనితీరుపై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. రైతులకు డిజిటల్ సాంకేతికత ద్వారా వ్యవసాయం అనేది లాభసాటిగా చేయొచ్చ ని ప్రొఫెసర్ డాక్టర్ సునీల్, సహాయ ఆచార్యులు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ విలాకర్, రైతులు, అట్రాక్ట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, మేకల ప్రకాష్, కిషన్ రావు, రామచంద్రం, స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళలను దోచుకోవడమే తన టార్గెట్

**అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ అరెస్ట్**




**ధర్మారం,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి న్యూస్):** వృద్ధ మహిళలే తన టార్గెట్,వృద్ధ మహిళలను నమ్మబలికించి బంగారం దోచుకోవడమే అంతర్ జిల్లా దొంగ అల్లెపు కృష్ణ పని,ఈనెల 10వ తేదీన ధర్మారం మండల కేంద్రానికి చెందిన భూదారపు శంకరమ్మ (70) అనే వృద్ధురాలును తన మాటలతో నమ్మించి మెడలో రెండు తులాల బంగారం గొలుసు ఎత్తుకెళ్లాడు. శంకరమ్మ ధర్మారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు. పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ,సి.ఐ. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్ వివిధ జిల్లాల అధికారులతో సమాచారం తీసుకుని,ఎంతో చాక చక్యంగా వ్యవహరించి ధర్మారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ లో గల నవీన్ మెడికల్ ఏజెన్సీ వద్ద అల్లెపు. కృష్ణ ను అరెస్టు చేశారు. నిందితుడిని విచారించగా ఇటీవల ధర్మపురిలో ఇలాంటి మరొక నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు.సిఐ ప్రవీణ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నేరస్తుడి వద్ద నుండి భూదారపు శంకరమ్మ రెండు తులాల బంగారు గొలుసు, మరో కేసులో రూ.30,000/- డబ్బులను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.నేరస్థుడు అల్లేపు కృష్ణ సిద్దిపేట జిల్లాకు చెందిన వాడు.ప్రస్తుతం కరీంనగర్ జిల్లా మారుతి నగర్ లో నివాస ఉంటున్నాడు.గతంలో నేరస్తుడిపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా,వివిధ జిల్లాల్లో సుమారు 96 కేసులు నమోదయ్యాయనీ తెలిపారు.నేరస్తుడు జైలు నుంచి విడుదలై మళ్లీ తన అవసరాల నిమిత్తం పాత విధానంలోనే దొంగతనం చేస్తున్నాడన్నారు.నేరస్థుడిని త్వరితగతిన పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్,పోలీస్ సిబ్బందిని,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించారు.

## రాజన్నను దర్శించుకున్న డీఎస్పీ లావుడ్య శ్రీకాంత్



**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం ఎస్సై లావుడ్య శ్రీకాంత్ గ్రూప్ వన్ లో డీఎస్పీగా ఉద్యోగం పొంది ట్రైనింగ్ కు వెళ్తున్న సందర్భంగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం అర్చకులు వారి కి ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, గోపాల్, విశాల్ తదితరులు వున్నారు.

# తెలంగాణ బంద్ విజయవంతం




**కోనరావుపేట: అక్టోబర్.18(ప్రజా జ్యోతి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన రాష్ట్ర బంద్ కోనరావుపేట మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం అయ్యింది. మండల కేంద్రంలోని ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలలు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు కాంగ్రెస్ శ్రేణులు బంద్ చేయించి బంద్ ను పాటించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ కార్యక్రమం సంపూర్ణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ గౌడ్, మండల బీసీ సంఘం నాయకులు వినయ్ గౌడ్, ఎల్లయ్య,, వేల్పుల మహిపాల్, సత్తయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు అభివృద్ధి పనులు

# త్వరతిగతిన పూర్తి చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలో మిగిలిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు, పలు పనుల తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో నిర్మాణంలో ఉన్నాఆ రోడ్లు,ఇప్పటికి ప్రారంభించని పనులు, సిఆర్ఆర్,ఎంఆర్ఆర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈలు సుదర్శన్ రెడ్డి,లక్ష్మణ్ రావు, డిఈలు పనవన కుమారి, సత్యనారాయణవిష్ణు వర్ధన్, ఏఈలు తదితరులు ఉన్నారు.

# ముగిసిన వైన్ షాపుల దరఖాస్తులు

**జిల్లాలో 94 షాపులకు 2,181 దరఖాస్తులు**

**23న వైన్ షాప్‌ల లక్కీడ్రా**

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 18,ప్రజాజ్యోతి:** కరీంనగర్ జిల్లాలో మద్యం షాపులకు 2025-27 సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తుల గడువు శనివారంతో ముగిసింది.94 షాపులకు 2,181 దరఖాస్తులు వచ్చాయి.23న లాటరీ విధానంలో షాపులను కేటాయించనున్నారు.సెప్టెంబర్ 26న నుంచి ప్రారంభమైన దరఖాస్తు స్వీకరణ అక్టోబర్ 18తో ముగిసింది,క్యూ లైన్లో ఉన్నవారి దరఖాస్తులను రాత్రి వరకు స్వీకరించినట్లు ఎక్సైజ్ అర్బన్ సీఐ రాము తెలిపారు,జిల్లాలో మొత్తం 94 షాపులకు గాను కరీంనగర్ అర్బన్ 319,కరీంనగర్ రూరల్ 313,తిమ్మాపూర్ 231, హుజురాబాద్ 156,జమ్మికుంట 128 కలిపి 2181 దరఖాస్తులు వచ్చాయి,అక్టోబర్ 23వ తేదీన కొత్త దుకాణాల కేటాయింపునకు సంబంధించి డ్రా ప్రక్రియ నిర్వహిస్తారు.ఈ డ్రాలో దుకాణాల లైసెన్స్ పొందిన వారు మొదటి వాయిదా మొత్తాన్ని అక్టోబర్ 23 నుంచి 24 మధ్య చెల్లించాల్సి ఉంటుంది.లైసెన్స్ ఫీజు మొత్తాన్ని విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు.డిసెంబర్ 1 నుంచి నూతన దుకాణాల లైసెన్స్ అమలులోకి వస్తుంది.ప్రస్తుతం షాపుల టెండర్ల ప్రక్రియ ముగిసింది.ఇక అధికారులు దరఖాస్తులు పరిశీలించనున్నారు. 23న లాటరీ తీయనున్నారు.ఈసారి ఆ సంఖ్య దారుణంగా పడిపోయింది. మద్యం వ్యాపారంపై ఆసక్తి తగ్గడానికి పలు కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.జిల్లాలోరియల్ ఎస్టేట్ రంగం మందగించడం,ఇతర వ్యాపారాలు ఆశాజనకంగా లేకపోవడం వంటివి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు.దీనికి తోడు కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి పోటీని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే దరఖాస్తులు తక్కువగా వచ్చాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## పీఠాధిపతికి స్వాగతం పలికేందుకు తరలి రావాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం వేములవాడ పట్టణానికి శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై పట్టణ కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారి ధర్మ విజయ యాత్ర ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి సోమవారం సాయంత్రం 3 గంటల వరకు శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారు వేములవాడ వస్తున్నారని తెలిపారు. స్వామి వారి కార్యక్రమంలో భక్త జనులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచిం చారు. తెలంగాణ చౌరస్తా వద్ద నుండి స్వామి వారికి ఘనంగా స్వాగతం పలకాలని, వేములవాడ పట్టణంలోని ప్రముఖులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు,అన్ని కుల సంఘాల పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి



**కొడిమ్యాల,అక్టోబర్ 18,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి శ్రీహర్ష క్రికెట్ లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేణు తెలిపారు.ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఎస్జీఎఫ్ పోటీలు నిర్వహించగా అండర్-17 బాలుర విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఇంచార్జ్ భాస్కర్,అధ్యాపకులు జయపాల్ రెడ్డి,నర్సయ్య,విద్యార్థులు అభినందించారు.

## బీసీలకు పూర్తి మద్దతు..

**బీసీ హక్కులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ...**

**బీసీ బంద్ ర్యాలీ కి సంఘీభావం తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్ 18:(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ కు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ స్థానిక సంస్థలు, విద్య ఉద్యోగుల అవకాశాలలో అమలు చేయాలనే డిమాండ్‌తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, బీసీ సంఘాలకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ వర్గాల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తుందని, 42% రిజర్వేషన్ సాధన దిశగా కృషి చేస్తోందని అన్నారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రం చొరవ చూపాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి):** బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం వేములవాడలో కొనసాగుతున్న బంద్ ను బైక్ వెళ్ళి స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాం అన్నారు. బీసీ బిల్లు అమలుపై ఆర్డినెన్స్ జారీ చేయవలసిందిగా గవర్నర్ కు పంపడం జరిగిందని తెలిపారు. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరిన కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలోని బిజెపి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బాధ్యత వహించి నరేంద్ర మోడీని ఒప్పించి ప్రధాని మోడీ అపాయింట్మెంట్ తీసుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలన్నారు.రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని, ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేక పోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు బీసీ బిడ్డల నోటికాడ వచ్చిన బుక్క తీసివేయవద్దని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల వారికి బి ఆర్ ఎస్ నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేక పోయారని నిలదీశారు. బీజేపీకి బిఆర్ఎస్ వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడలేక పోతున్నారని, కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కోర్టులపై పూర్తి నమ్మకం ఉందని, కోర్టు ఎక్కడా కూడా తాము చేసిన చట్టాన్ని తప్పుపట్టలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పడి ప్రజల మనోభావాలు ప్రతిబింబించే విధంగా బంద్ చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.



# చేతి పంపు చెడిపోయింది సారు!

**నిధులు లేవు కార్యదర్శి**

**బీర్ పూర్, అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి)** బీర్ పూర్ మండల కేంద్రంలోని లంబడి తండా లోని చేతి పంపు బోరు చెడిపోయింది అని అధికారులకు ప్రజాప్రతినిధులకు రెండు నెలలుగా చెబుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్న అక్కడి తండావాసులు. గ్రామ కార్యదర్శి సారు బోరు చెడిపోయింది అని అడిగితే నిధులు లేవు అని సమాధానం చెప్పినట్లు అక్కడి స్థానికులు చెబుతున్నారు. మీరు మీ సొంత డబ్బులతో చేయించుకోండి మేము తర్వాత పేమెంట్ చేస్తాము అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శి. ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తే ఎవరూ కూడా పట్టించుకోవడంలేదని వాపుతున్న తండా వాసులు మిషన్ భగీరథ నీరు రావడం లేదని మా తండాలో ఉన్న బోరు చెడిపోవడంతో అధికారులకు ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం పోవడంతో స్థానిక అజ్మీర సల్లు నాయక్ బోరు మోటర్ తో ఇన్ని రోజులు వాడుకోవడం జరిగిందని తెలిపారు. ఆ మోటర్ కూడా చెడిపోవడంతో మాకు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని అక్కడి తండావాసులు ప్రజా జ్యోతి న్యూస్ కు తెలపడం జరిగింది. దీనిపై అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని బీర్ పూర్ మండలంలోని లంబడి తండా వాసులు కోరుతున్నారు.



# ఉద్యమ ఉధృతికి బిసి సమాజం ఐక్యతతో ముందుకు సాగాలి

### జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల రూరల్, అక్టోబర్ 18,ప్రజాజ్యోతి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బీసీ బందుకు సంపూర్ణ మద్దతు రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొని బీసీల హక్కు సాధన కోసం పాటుపడాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలను ఒక పావుల్లా వాడుకుంటుందే తప్ప బీసీలకు రాజ్యాధికారణ కల్పించడంలో విఫలమవుతుందని అన్నారు.నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లేందుకే ఈ బీసీ బందు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.శనివారం రోజు జరిగిన బీసీ బంద్ అన్ని పార్టీల మద్దతు ఇవ్వడం సంతోషమే కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ రెండు పార్టీల వైఖరి అంతకులే సంతాప సభ పెట్టినట్టు ఉందని అన్నారు.రాజకీయంగా ప్రవేశపెట్టాల్సిన వాళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాన్ని ఏకం చేసి ఢిల్లీకి తీసుకెళ్తే రిజర్వేషన్లు ఎందుకు సాధ్యం కాదు అని అన్నారు.ఆనాడు కేసీఆర్ కూడా అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరకు తీసుకువెళ్లి బీసీలకు కావలసిన హక్కుల గురించి పోరాడిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.పోరాటం చేయాల్సిన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు వారి గొంతు ఎందుకు మూగబోయిందని అట్టడుగు వర్గాల పక్షాన బడుగు బలహీన వర్గాల బీసీల పక్షాన ప్రశ్నిస్తున్నామని అన్నారు. కేవలం భజన కోసం ప్రచారం కోసం చేయకండి అని అన్నారు.బీసీలను రాజ్యాధికారం రావడం కోసం ఓట్ల కోసమే వాడుకున్నారని అన్నారు మీ కపట బుద్ధి ఈరోజు తేటతెల్లమైందని అన్నారు.చెల్లని జీవో 9 తీసుకువచ్చి బీసీలను మోసం చేయాలని చూస్తుంది బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో షెడ్యూల్ 9 లో పొందుపరచాలి కానీ వాళ్ళు ఇచ్చే వాళ్ళు కూడా బందుకు మద్దతు ఇస్తే న్యాయస్థానాలను తప్పిబట్టినట్టా న్యాయస్థానాలను అవమానించినట్టా అని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలను ప్రశ్నించారు.బందుకు మద్దతి ఇచ్చి బీసీ వర్గాలను అట్టడుగు వర్గాలను ఈ రెండు ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు.బీసీలు మేల్కొని బీసీల హక్కుల సాధనకై నిరంతరం పోరాడాలని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వం డ్రామాలు ఆపి బీసీల రిజర్వేషన్ కోసం పోరాడాలని అన్నారు. ఏ పార్టీ బిల్లు ప్రవేశపెట్టిన దానికి టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బీసీల కోసం ఎలాంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు నాయకులు మనల కిషన్ హరి అశోక్ కుమార్ పడాల శ్రీనివాస్ దేవేందర్ నాయక్ శీలం ప్రవీణ్ వొళ్ళం మల్లేశం తుమ్మ గంగాధర్ చింతల గంగాధర్ ఆకుబత్తిని శ్రీనివాస్ బ్రహ్మాండ బేరి నరేష్,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమే లక్ష్యం

**- హిందువుల ఐక్యత ముఖ్యం - ఆలయాల పరిరక్షణ అందరి బాధ్యత**

**- బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు - పలు ఆలయాల సందర్శన**

**మల్యాల,అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

కలియుగంలో సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా, హిందువుల ఐక్యత ముఖ్యమని,ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్ 108 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ను శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు దేవాలయ ఆగమ పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీఠది పతులు మాట్లాడుతూ "సనాతన ధర్మం





అంటేనే శాశ్వతమైన విధి. ఇది కాలాతీతమైన సత్యాన్ని ప్రతిబింబిస్తుంది.విశ్వం యొక్క ఉనికికి ఇది మూలం" అని పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో ధర్మ పరిరక్షణ కోసం అనేక ధర్మ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా పురాతన ఆలయాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించి పూజించాలన్నారు. హిందువుల ఐకమత్యం ముఖ్యమని ఆయన సూచించారు.వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంతా రావు,ఆలయ ప్రధాన అర్చకులు రామ కృష్ణ, రఘు, స్థాన చార్యులు,కపిందర్ స్వామి, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవులు, ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్, చంద్రశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాలలో ప్రశాంతంగా బీసీ బంద్..

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబరు18,(ప్రజాజ్యోతి).**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఐకాస, బంద్ లో భాగంగా జగిత్యాల జిల్లాలో బంద్ ప్రశాంతంగా, స్వచ్ఛందగా కొనసాగింది ,జిల్లా లోఆర్టీసి బస్సులు డిపోలకే పరిమితం కాగా,పెట్రోల్ బంకులు,విద్య సంస్థలు, షాపులు స్వచ్ఛందగా మూసివేయగా,బంద్ ప్రశాంతంగా కొనసాగింది.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్18 (ప్రజాజ్యోతి):**



జగిత్యాల జిల్లా లోని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ మార్కెట్లోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు,ఈ సందర్భంగా మొక్కజొన్న రైతుల కొనుగోలు సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు, రైతులు తేమ శాతం 14 శాతం ఉండేవిధంగా చూసుకోవాలని ,మద్దతు ధర పొందాలని తెలిపారు,రైతులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్యాలలో విజయవంతమైన బీసీ రాష్ట్ర బంద్

**బందులో పాల్గొన్న పలు పార్టీ నాయకులు**

**పార్టీపై పార్టీ విమర్శాస్త్రాలు**



**మల్యాల ,అక్టోబర్ 18 ,ప్రజాజ్యోతి:**

బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ లో మల్యాల మండలంలో అన్ని పార్టీలు పాల్గొన్నాయి. కార్యకర్తలు నాయకులు బైకుల ర్యాలీ నిర్వహించి తెరచి ఉన్న దుకాణ సముదాయాలను శాంతియుతంగా మూసివేయాలని కోరారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి అర్థమయ్యేలా తెలిపే ప్రయత్నం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో పాఠశాలలోకి వెళ్లిన పలు పార్టీల నాయకులు విద్యార్థులకు ఉపాధ్యాయులకు వినతి పూర్వకంగా పాఠశాలకు సెలవు ఇవ్వాల్సిందిగా కోరారు. బీసీలకు అన్యాయం జరగడానికి కారణం ఈ పార్టీ అంటూ ఆ పార్టీ ఆ పార్టీ అంటూ ఈ పార్టీ నాయకులు పార్టీలపై పార్టీలు విమర్శాస్త్రాలు సంధించుకున్నాయి. బంద్ తీవ్రతను గ్రహించిన పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు మల్యాల నరేష్ కుమార్ తెలిపారు. మల్యాల మండలంలో శాంతియుత వాతావరణం లో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ విజయవంతమైనట్లు పలు బిసి నాయకులు తెలిపారు.